భక్తిశ్రద్ధలతో రంజాన్ వేడుకలు


కలిదిండి ఈద్గా వద్ద జరిగిన రంజాన్ ప్రార్థనలో పాల్గొన్న ఎమ్మెల్యే డీఎన్నార్, ఎమ్మెల్సీ జయమంగళ

గుడివాడ టౌన్: రంజాన్ పండుగ వేడుకలు నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించారు. శనివారం పట్టణంలోని అన్ని మసీదుల్లో ఉదయం 9 గంటలకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లింలు పరస్పరం అలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పవిత్ర రంజాన్ మాసం అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించిన ముస్లింలకు ఆ అల్లాహ్ దీవెనలు మెండుగా ఉంటాయని మత పెద్దలు అన్నారు.

వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ, లక్ష్మీపురం, కొర్నిపాడు గ్రామాల్లో ఉన్న ముస్లిం సోదరులు శనివారం రంజాన్ పండుగాను ఘనంగా జరుపుకున్నారు. ఉదయం నుంచే ముస్లిం సోదరులు మసీద్‌లకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఒక్కరికి ఒక్కరూ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.ఈ కార్యక్రమంలో షేక్‌బాజీ, షేక్ బాబ్జి,సర్దార్, బాషా, చోటే. సమీర్, నజీర్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు: రంజాన్ పండుగను నియోజకవర్గ వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకుని ఈద్ ముబారక్ చెప్పుకున్నారు. రంజాన్ పవిత్ర మాసం నెల రోజుల ఉపవాసాలను పూర్తిచేసుకుని రంజాన్ రోజున ఉపవాసాలను విరమించారు. దాన ధర్మాలు చేశారు. స్థానిక విజయవాడ రోడ్డు పక్కన మసీదు వద్ద ప్రత్యేకంగా ప్రార్థనలు చేశారు. స్థానిక మసీదు ఖాజీ మహమ్మద్ అబ్దుల్ రహమాన్ యూనుస్, ముస్లిం నాయకులు ఆరిఫ్, ఖదీర్, ఎండీ జమీల్, హుస్సేన్, నదీమ్ తదితరులు పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): మండల పరిధిలోని అలీనఖీపాలెంలో రంజాన్ పండుగ సందర్భంగా గదేర్ సొసైటీ ఆధ్వర్యంలో యూపీకి చెందిన గురువులు మౌలానా సయ్యద్ మొహిసిన్ రజా, మౌలానా షమీముల్ హాసన్‌నజఫీలు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఇమామ్‌లకు మౌజన్లకు పామర్రు శాసన సభ్యులు సౌజన్యంతో దుస్తులు, స్వీట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్ష కార్యదర్శులు హుసేన్ అలీ, సాజత్ అలీ, కో ఆప్షన్ సభ్యులు మీర్జా దియానత్ అలీలు పాల్గొన్నారు.

పామర్రు(పమిడిముక్కల): మండలంలోని వీరంకిలాకు, కపిలేశ్వరపురం, గురజాడ, ఫతేలంక, వీరంకి, మేడూరు, అలీనఖీపాలెం తదితరగ్రామాలలో పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ సౌజన్యంతో ఇమామ్‌లకు, మౌజన్‌లకు రంజాన్ తోఫాలను రంజాన్ పండుగ సందర్భంగా శనివారం అందజేశారు. ఎంపీపీ కాసాని వేదసుప్రజ, మండల పార్టీ అధ్యక్షులు యలమంచిలి గణేష్, చంద్రపాల్, కో ఆప్షన్ సభ్యులు దియానత్ అలీ, నాయకులు మన్నే కిషోర్, అజీజ్, బొల్లా రాంబాబు, అక్కినేని సతీష్, కొణతం శివరామకృష్ణ, మేడూరు, కపిలేశ్వరపురం సర్పంచ్‌లు స్వర్ణలత, సలీమ్, బుజ్జీ, ఆనంద్ లంకపల్లి ఎంపీటీసీ సజ్జాద్ అలీ, వైఎస్సార్ సీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.


పెదపూడిలో ఈద్ ముబారక్ తెలుపుకొంటున్న చిన్నారులు

పామర్రు మండలంలోని పసుమర్రు, కాపవరం, మల్లవరం తదితర గ్రామాలలోని ఇమామ్‌లకు పార్టీనాయకుల ఆధ్వర్యంలో రంజాన్ తోఫాలను అందజేశారు. ఈకార్యక్రమంలో పార్టీనాయకులు పెయ్యల రాజు తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ: మండలంలో శనివారం రంజాన్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పెదపూడి, మొవ్వ, కోసూరు తురకపాలెం, కాజ, నిడుమోలు, భట్లపెనుమర్రు గ్రామాల్లోని మసీదుల్లో మత ప్రవక్తలు బోధనలు చేసి, ఖురాన్ పఠించి నమాజ్ నిర్వహించారు. చిన్నా పెద్ద తేడా లేకుండా ఈద్ ముబారక్ అభినందనలు తెలుపుకున్నారు. మసీదుల వద్ద నెల రోజులుగా కొనసాగించిన ఉపవాస దీక్షలు ముగించుకుని పేదలకు దాన ధర్మాలు నిర్వహించారు.

తోట్లవల్లూరు: రంజాన్ పండుగ వేడుకలను ముస్లింలు శనివారం ఘనంగా నిర్వహించుకున్నారు. తోట్లవల్లూరు, ఐలూరు, పెనమకూరు, వల్లూరుపాలెం, బొడ్డపాడు గ్రామాల్లో రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఉదయాన్నే పిల్లలు, పెద్దలు పవిత్ర స్నానాలను ఆచరించి నూతన వస్త్రాలను ధరించి ఒకరికొకరు పండుగ శుభాకాంక్షలు చెప్పుకున్నారు. తోట్లవల్లూరు అంజుమన్ భవనంపై ముస్లింలు సామూహిక ప్రార్థనలు చేశారు. మత గురువు హసన్ దైవసందేశం ఇచ్చారు.


పామర్రులో ప్రత్యేక పార్థనలు చేస్తున్న ముస్లింలు

పామర్రు: మండల పరిధిలోని పెదమద్దాలి, నిభానుపూడి గ్రామాలలోని మసీదుల ఇమామ్‌లకు రంజాన్ తోఫాను శనివారం పామర్రు ఎంపీపీ దాసరి అశోక్‌కుమార్ అందజేశారు. ఎంపీపీ మాట్లాడుతూ పామర్రు శాసన సభ్యులు కైలే అనిల్‌కుమార్ సౌజన్యంతో ఇమామ్‌లు అందరికీ రంజాన్ తోఫా అందించామన్నారు. పార్టీనాయకులు బందెల జయరాజు, తదితరులుపాల్గొన్నారు.

ఉత్సాహంగా రంజాన్ వేడుకలు

కైకలూరు: నియోజకవర్గంలో రంజాన్ పర్వదిన వేడుకను ముస్లింలు భక్తిశ్రద్ధలతో శనివారం జరుపుకున్నారు. కైకలూరు, కలిదిండి మండలాల్లో ముస్లింలు ఈద్ ఉల్ ఫితర్ సందర్భంగా ఈద్గాల వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆయా మండలాల మసీదుల మత గురువులు ముఫ్తి ఇమానుల్ హక్, ఎండీ.వసీం, అబ్దుల్ హమీద్‌లు అల్లా సందేశాన్ని అందించారు. ప్రతీ ఒక్కరూ ప్రేమ, సహనం కలిగి ఉండి ఇతరులకు దానం చేయాలని చెప్పారు. కైకలూరు, కలిదిండి మసీదులకు ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్), ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఈద్గాల వద్ద జరిగిన ప్రార్థనల్లో పాల్గొని ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకుని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలు పేదలకు దానాలు చేశారు. కార్యక్రమంలో జిలానీ బాషా, హమీద్, మహమ్మద్ జహీర్, రఫీ, బాషా, ఆసీఫ్‌పాషా, మహమ్మద్ అస్లాం, ఖలిఫ్, మున్నా, చాన్ బాషా, రహంతుల్లా, రఫీ బాషా, అబిబుల్లాఖాన్, సయ్యద్ అమీర్, మస్తాన్‌వలీ, ఎండీ.నూరిద్దిన్, ఎండీ.ఖాశీం, మూసా, ముబీన్, అమీర్ తదితరులు పాల్గొన్నారు.


ప్రార్థనలు నిర్వహిస్తున్న ముస్లింలు


వీరంకిలాకులో ఇమామ్‌లకు రంజాన్ తోఫా అందజేస్తున్న పార్టీ నాయకులు


తోట్లవల్లూరులో ప్రార్థనల్లో ముస్లింలు


రంజాన్ తోఫా అందజేస్తున్న ఎంపీపీ దాసరి అశోకకుమార్

క్లుప్తంగా

ఎమ్మెల్యే కొడాలి నానీని సత్కరించిన ముస్లింలు



గుడివాడ టౌన్: రంజాన్ పండుగ సందర్భంగా పట్టణంలో ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని)ని మర్యాదపూర్వకంగా కలిశారు. వారి సంప్రదాయం ప్రకారం కౌచం, తుమాల్ పెట్టి సత్కరించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ ముస్లిం సోదరులతో కలిసి ఈ ఆనందాన్ని పంచుకోవడం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. అల్లాహ్ ఆశీస్సులు యావత్ ప్రజలపై ఉండాలని కోరుకుంటు న్నానన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు షేక్ బాజీ, సలేహా, జిలాని, షేక్ ఖాజా, అబ్దుల్లా, బాబు తదితరులు పాల్గొన్నారు.

150 మందికి వైద్య పరీక్షలు



గుడివాడ టౌన్(నందివాడ): నందివాడ మండలం తుమ్మలపల్లి గ్రామంలో శనివారం మెగా ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గుడివాడకు చెందిన పెలికాన్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఈ వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ వై.రోజా ఆధ్వర్యంలో 150 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీచేశారు. ప్రత్యేకించి గర్భిణులకు పరీక్షలు నిర్వహించి పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాధాకృష్ణ, మాజీ సర్పంచ్‌లు గూడపాటి వెంకటేశ్వరరావు, సాంబయ్య, ఎరికపాటి రత్నప్రసాద్, పొన్నకేశ్వరరావు, వైస్ సర్పంచ్ సత్యానందం, యలమంచిలి సతీష్, తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ తల్లికి జలాభిషేకం



వెంట్రప్రగడ(పెదపారుపూడి): మండలంలోని వెంట్రప్రగడ గ్రామంలో గంగానమ్మ తల్లి 12వ వార్షికోత్సవ జాతర శనివారం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. అమ్మవారికి మహిళ భక్తులు ప్రతి ఇంటి నుంచి ఒక్కొక్క బిందె నీళ్లు తీసుకుని వచ్చి అమ్మవారికి జలాభిషేకం చేశారు. సకాలంలో వర్షాలు పడి రైతులు పాడి పంటలతో సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. అమ్మవారికి మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం పోతురాజు గెడను గ్రామంలో ఊరేగించారు. గంగానమ్మ తల్లికి కొసరాజు వంశీయులు తొలి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల్లో సహాయకుల పోస్టులకు నోటిఫికేషన్

పామర్రు(తోట్లవల్లూరు): తోట్లవల్లూరు, పమిడిముక్కల మండలం పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకురాళ్ల పోస్టులకు దరఖాస్తులో కోరుతున్నామని ఐసీడీఎస్ ఉయ్యూరు ప్రాజెక్టు సీడీపీవో కె.బి.సుకన్య శనివారం తెలిపారు. ఆమె మాట్లాడుతూ తోట్లవల్లూరు మండలం దేవరపల్లి-2లో అంగన్‌వాడీ కార్యకర్త పోస్టుకు ఎస్సీ అభ్యర్థి నుంచి దరఖాస్తు కోరుతున్నామన్నారు. పమిడిముక్కల మండలం వీరంకి అంగన్‌వాడీ కేంద్రంలో సహాయకురాలు పోస్టు బీసీ(బి), కపిలేశ్వరపురం-2లో సహాయకురాలు బీసీ(డి) అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరుతున్నామన్నారు. పదో తరగతి పాసై 2022 జూలై ఒకటో తేదీ నాటికి 21–35 ఏళ్ల లోపు వివాహితులై ఉండాలన్నారు. రెండు కలర్ పాస్ పోర్టు సైజు ఫోటోలు, అటెస్టెడ్ జిరాక్సు కాపీలతో దరఖాస్తు చేయాలని అన్నారు. పోస్టు ఖాళీగా ఉన్న గ్రామాలకు చెందిన వారు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మే నెల 1వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు ఉయ్యూరులోని ఐసీడీఎస్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖాస్తులను వ్యక్తి గతంగా అందజేయాలని వివరించారు.

ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాం

- ఎమ్మెల్యే కొడాలి నాని
- 31వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం

గుడివాడ టౌన్: గత ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చామని గుడివాడ ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు (నాని) అన్నారు. శనివారం స్థానిక 31వ వార్డులోని రైల్వేస్టేషన్ రోడ్, తదితర ప్రాంతాల్లో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన నవరత్నాలు హామీలన్నీ నెరవేర్చడంతో పాటు ఇవ్వని హామీలు కూడా ప్రవేశపెట్టి అమలుచేస్తున్నామన్నారు. అందుకే ప్రజలు తమ ప్రభుత్వాన్ని విశ్వసిస్తున్నారని తిరిగి అధికారంలోకి తీసుకురావడానికి అందరూ మద్దతు పలుకుతున్నారన్నారు. ప్రభుత్వ పనితీరు ఎలాఉంది అని ప్రజలను అడిగే ధైర్యం మాకుందన్నారు. ఏ సమస్య వచ్చినా వార్డు సచివాలయాలు, వార్డు వలంటీర్ల ద్వారా తక్షణమే సమస్య పరిష్కరిస్తున్నందున ప్రజలు తమ ప్రభుత్వాన్ని పూర్తిగా నమ్మారని, అండగా ఉంటారని ఆయన అన్నారు. స్థానిక రైల్వేస్టేషన్ రోడ్‌లోని పాత సంచుల వ్యాపారులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. పాత ప్లాస్టిక్ సంచులు పరదాలుగా కుట్టి వ్యాపారం చేస్తున్నామని వారు తెలిపారు. ఎమ్మెల్యే కొడాలి నాని సైతం వారితో కలిసి పరదాలు కుట్టారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె.ఆంజనేయులు, ఇన్‌చార్జ్ మున్సిపల్ ఇంజినీర్ ప్రవీణ్, వివిధ శాఖల అధికారులు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు వీరిశెట్టి నరసింహరావు, వంగలపూడి కనకబాబు, చింతల భాస్కరరావు, ఎం.శ్రీనివాస చక్రవర్తి, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, సీనియర్ నాయకులు పాలేటి చంటి, మండలి హనుమంతరావు, చందరాల హరిరాంబాబు, వైఎస్సార్ సీపీ నాయకులు సింగిరెడ్డి గగారిన్, అల్లం రామ్మోహన్, శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.


మిషన్‌తో పరదాలుగా కుడుతున్న ఎమ్మెల్యే కొడాలి నాని

మజ్జిగ చలివేంద్రాలు ప్రారంభం

గుడివాడ టౌన్: వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని బాటసారుల దాహార్తిని తీర్చేందుకు పట్టణంలో పలు స్వచ్ఛంద సంస్థలు మజ్జిగ కేంద్రాలు నిర్వహిస్తున్నాయి. స్థానిక ఎన్టీఆర్ స్టేడియంలోని రవి పెయింట్స్ షోరూం వద్ద ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. వాసవీ క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ తాతా రజనీ కుమారి ఈ మజ్జిగ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు జవ్వాజి గంగరాజు, వాసవి క్లబ్ అధ్యక్షుడు టీవీ సుబ్బారావు, కార్యదర్శి సీహెచ్ రామ్‌సుధీర్, కోశాధికారి ఎక్కలి మణిదీప్, ఆర్యవైశ్య ప్రముఖులు బొగ్గారపు తిరుపతయ్య, కొనకళ్ల సీతయ్య, సముద్రాల జగ్గారావు, చిన్నం గంగాధరరావు తదితరులు పాల్గొన్నారు.

నెహ్రూచౌక్ సెంటర్‌లో....

స్థానిక నెహ్రూచౌక్ సెంటర్లో శ్రీకృష్ణ యాదవ సేవా సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఉప్పాల ప్రజ్ఞత్‌బాబు వితరణతో పెద్ద సంఖ్యలో బాటసారులకు మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సేవా సంఘం అధ్యక్షుడు పుట్టి హరికుమార్, యలమర్తి కృష్ణారావు, ఎం. రామ్మోహనరావు, ఎం.శరత్‌కుమార్‌రెడ్డి, జాజుల తాతారావు, ఎం.సత్యం, సీహెచ్.హరిప్రసాద్, మల్లిఖార్జునరావు తదితరులు పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీ చేస్తున్న వాసవీక్లబ్ సభ్యులు

కొత్తపల్లిలో మజ్జిగ పంపిణీ

ముదినేపల్లి రూరల్: మండలంలోని వణుదుర్రు శివారు కొత్తపల్లిలో ఏర్పాటు చేసిన చలివేంద్రంలో శనివారం మజ్జిగ పంపిణీ చేశారు. శ్రీ దాసాంజనేయస్వామి చలివేంద్రం పేరుతో ఏర్పాటు చేసిన ఈ చలివేంద్రంలో కఠారి సుజిత్ జయంతిని పురస్కరించుకుని ప్రజలకు, ప్రయాణికులకు నిర్వాహకులు మజ్జిగ పంపిణీ చేశారు. వారంలో రెండు రోజుల పాటు ఈ విధంగా మజ్జిగ పంపిణీ చేస్తున్నామని నిర్వాహకులు తెలిపారు.



కొత్తపల్లిలో మజ్జిగ పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

కారు ఢీకొని ఇద్దరికి గాయాలు

మోపిదేవి: మోపిదేవి నుంచి చల్లపల్లి వెళ్లే కొక్కిలిగడ్డ రోడ్డు సమీపంలో జాతీయ రహదారిపై శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరికి తీవ్ర గాయాలయ్యారు. మచిలీపట్నం నుంచి చెరుకుపల్లికి వివాహానికి వెళుతున్న కారు బైక్‌ను వెనుక నుంచి ఢీ కొట్టడంతో ఈ ప్రమాదం జరిగింది. తాడేపల్లికి చెందిన యువకులు మోపిదేవి సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి దేవస్థానానికి వచ్చి తిరిగి తాడేపల్లికి వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. బైక్ నడుపుతున్న బొడ్డు సాయికుమార్‌కు తీవ్ర గాయాలు కాగా, బైక్ వెనుక ఉన్న పాదిలి వెంకట శేషగిరికి స్వల్ప గాయాలయ్యాయి. బాధితులను 108 వాహనంలో విజయవాడ ఆస్పత్రికి తరలించారు. మోపిదేవి ఎస్‌ఐ సీహెచ్ పద్మ ఘటనాస్థలాన్ని సందర్శించి వివరాలు సేకరించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వైభవంగా శాంతి కల్యాణం



ముదినేపల్లి రూరల్: ప్రసిద్ధి చెందిన సింగరాయపాలెం-చేవూరుపాలెం సెంటర్లోని శ్రీసుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో సుబ్బారాయుడి శాంతి కల్యాణం శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి జన్మనక్షత్రమైన కృత్తికా నక్షత్రం సందర్భంగా ఈ కల్యాణాన్ని నిర్వహించారు. స్వామి, అమ్మవార్ల ఉత్సవ విగ్రహాలను వేదికపై ఉంచి అందంగా అలంకరించి ప్రధాన అర్చకుడు తోలేటి వీరభద్రశర్మ ఆధ్వర్యంలో కల్యాణతంతు నిర్వహించారు. కల్యాణంలో 25 మంది దంపతులు స్వామివారికి పూజలు నిర్వహించారు. ఆలయ చైర్మన్ శొంఠి నాగరాజు, సహాయ కమిషనర్ నేల సంధ్య తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

జీతాలు చెల్లించాలని వినతి

చిలకలపూడి (మచిలీపట్నం): డీఎస్సీ-2008 ఎంటీఎస్ ఎస్జీటీ ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న తమకు 12 నెలలకు జీతాలు చెల్లించాలని ఆంధ్రప్రదేశ్ వెలుగు టీచర్స్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ పి.పాపారావు విజ్ఞప్తి చేశారు. కలెక్టరేట్ వద్ద శనివారం ధర్నా నిర్వహించారు. కాంట్రాక్టు ఉద్యోగుల మాదిరిగా 12 నెలలకు వేతనం చెల్లించాలనికోరారు. తిరుపతిరావు, వీరాంజనేయులు, మహాలక్ష్మీ, రమణయ్య పాల్గొన్నారు.

వామపక్షాల ప్రచారభేరి



ముదినేపల్లి రూరల్: కేంద్రప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలను నిరసిస్తూ వామపక్షాల ఆధ్వర్యంలో చేపట్టిన ప్రచారభేరి యాత్ర శనివారం ముదినేపల్లి మండలంలో నిర్వహించారు. మండలంలోని దేవపూడి, ప్రొద్దువాక, వణుదుర్రు, సింగరాయపాలెం, శ్రీహరిపురం, ముదినేపల్లి గ్రామాల్లో ప్రచారభేరి యాత్రను నిర్వహించి వామపక్షాల నేతలు మాట్లాడారు. సీపీఎం జిల్లా నాయకుడు డీఎస్‌వీడీ ప్రసాద్ సీపీఐ నేత బండి వెంకటేశ్వరరావు ఈ యాత్ర ప్రారంభించి మాట్లాడారు. ప్రధాని మోడీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాల ఫలితంగా నిత్యవసర వస్తువుల ధరలు విపరీతంగా పెరిగిపోతున్నట్లు ఆందోళన వ్యక్తం చేశారు. దేశ సంపదను ప్రభుత్వ రంగ పరిశ్రమలను కార్పొరేట్ కంపెనీలకు ధారదత్తం చేస్తున్నట్లు విమర్శించారు. వామపక్షాల నేతలు ఎస్ మహంకాళి, ఉల్లంకి నాంచారాయ్య, సీహెచ్ మాధవ, ఎం.కనకారావు, బి.కుటుంబరావు, సీహెచ్ ప్రసాద్, దాకరపు నాగేశ్వరరావు, జి.వినోద్, సీహెచ్ రమేష్, గంటా సోమయ్య, బి.సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

- ఎమ్మెల్యే డీఎన్నార్
- చినపాలపర్రులో గడప గడపకు మన ప్రభుత్వం

ముదినేపల్లి రూరల్: రాష్ట్రంలోని అర్హులైన ప్రతీ పేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. మండలంలోని చినపాలపర్రులో శనివారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ఎమ్మెల్యే డీఎన్నార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంక్షేమ పథకాలను పూర్తి పారదర్శకంగా ప్రజలకు అందజేస్తున్నట్లు చెప్పారు. ఇలాంటి పథకాలు గతంలో ఏ ప్రభుత్వం అమలు చేయలేదని పేర్కొన్నారు. సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో అందినట్లు భావిస్తే ప్రతీ ఒక్కరూ జగనన్నకు మద్దతు తెలిపి తిరిగి అధికారంలోకి తేవాలన్నారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి సైతం సమప్రాధాన్యత ఇస్తూ పాలన చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వానికి వెల్లువెత్తుతున్న ప్రజామద్దతును చూసి ఓర్వలేని ప్రతిపక్షాల నేతలు అసత్య ఆరోపణలకు దిగుతున్నారన్నారు. ఈ సందర్భంగా స్థానిక సమస్యలను ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా అన్నింటిని దశలవారీగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైస్ ఎంపీపీ రాచూరి రాధా, వైఎస్సార్‌కాంగ్రెస్‌పార్టీ మండలశాఖఅధ్యక్షుడు మోట్రు ఏసుబాబు, నేతలు బొర్రా శేషుబాబు, శాలం రామకృష్ణ, షేక్ అల్లాభక్షు, బలే నాగరాజు, ముంగర గోపాలకృష్ణ, పేరే రామకృష్ణ, జయమంగళ కాసులు, పుట్టి సుబ్బారావు, సోమా సత్యనారాయణ, గురుముచ్చు సామియేలు, ముంగర ఏడుకొండలు, సాక్షి సాయిబాబు, పార్టీ సోషల్‌మీడియా మండల కన్వీనర్ పేర్ని పృథ్వీ, ఎస్సై షణ్ముఖసాయి పాల్గొన్నారు.


చినపాలపర్రులో సంక్షేమ పథకాలను వృద్ధుడికి వివరిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

పేకాట శిబిరంపై దాడి

పామర్రు: పేకాట శిబిరంపై దాడి చేసినట్టు పామర్రు ఎస్ఐ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రాకర్ల గ్రామ పొలాల మధ్య డొంకలో పేకాట ఆడుతున్న ముగ్గురు వ్యక్తులను అదుపులోకి తీసుకున్నామని అన్నారు. వారి నుంచి రూ.22,030 నగదును స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేశామని తెలిపారు. మండల పరిధిలో ఎక్కడైనా పేకాట శిబిరాలు నిర్వహిస్తే సమాచారం ఇవ్వాలని, సమాచారం ఇచ్చినవారి వివరాలు గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు.